# మనం వరంగల్
## ఉమ్మడి జిల్లా అనుబంధం

ఆదివారం, సెప్టెంబర్ 10, 2023 పేజీలు




## సీఎం కేసీఆర్‌తోనే
# తెలంగాణ పదిలం





**వరంగల్, సెప్టెంబర్ 9, మనం న్యూస్ :** సీఎం కేసీఆర్‌తోనే తెలంగాణ రాష్ట్రం పదిలంగా ఉంటదని పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి స్పష్టం చేశారు. శనివారం గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 16 వ డివిజన్ పరిధిలోని ధర్మారం గ్రామంలో వారు పర్యటించారు. పలు కాలనీలలో కాలినడకన తిరుగుతూ స్థానిక ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కాలనీలలో పారిశుధ్య పనులను పరిశీలించారు. అనంతరం గ్రామంలో రూ 3 కోట్ల 83 లక్షలతో నూతనంగా వేసిన సీసీ రోడ్లను ప్రారంభించారు. అదేవిధంగా ఇటీవల అకాల వర్షాలకు పంట నష్టపోయిన 590 రైతులకు గాను 50 లక్షల రూపాయల విలువైన నష్టపరిహారం చెక్కులు అందచేశారు. ఈ సందర్భంగా గ్రామంలో ఏర్పాటుచేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ సీఎం కేసీఆర్‌తోనే తెలంగాణ రాష్ట్రం పదిలంగా ఉంటదని, అమలుకు నోచుకోని హామీలు కేసీఆర్ ఇవ్వరని, పేద ప్రజలకు అక్కరకొచ్చే పనులే చేస్తారని చెప్పారు. రైతుబంధు, రైతుబీమా, కల్యాణలక్ష్మి, కేసీఆర్ కిట్, ఆసరా పింఛన్లు, 24 గంటల ఉచిత విద్యుత్తు, కుల వృత్తులకు ప్రోత్సాహం, సాగునీరు, సకాలంలో ఎరువులు ఇలా ఏ పథకాన్ని చూసినా కేసీఆర్ మానవీయ కోణంలో ఆలోచించి అమలు చేస్తున్నారని తెలిపారు. కేసీఆర్ కన్నా గొప్పగా చేస్తామని మభ్యపెట్టే హామీలతో వస్తున్న వారి పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని

-మిగతా 2లో

## ప్రభుత్వం అందిస్తున్న పావలా వడ్డీ రుణాలను
# సద్వినియోగం చేసుకోవాలి

- ఎమ్మెల్యే అరూరి రమేష్
- పలు మహిళా సంఘాల వార్షిక మహా సభలో ఎమ్మెల్యే అరూరి





**పర్వతగిరి, సెప్టెంబర్ 9, మనం న్యూస్ :** మహిళలు అన్ని రంగాలలో సాధికారత సాధించడంతో పాటు ఆర్థికంగా బలోపేతం అయ్యేందుకు బిఆర్ఎస్ ప్రభుత్వం అన్ని విధాల కృషి చేస్తోందని బిఆర్ఎస్ పార్టీ వరంగల్ జిల్లా అధ్యక్షులు, వర్దన్నపేట ఎమ్మెల్యే అరూరి రమేష్ అన్నారు. పర్వతగిరి మండలం అన్నారం, కల్లెడ గ్రామాల మహిళా సంఘాల వార్షిక మహాసభకు శనివారము ఎమ్మెల్యే అరూరి రమేష్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్బంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో మహిళా సంక్షేమానికి ముఖ్యమంత్రి కేసీఆర్ పెద్దపీట వేస్తున్నారని తెలిపారు. మహిళా సాధికారత కోసం అనేక సంక్షేమ పథకాలను రూపొందించి అమలు చేస్తున్న గొప్ప నాయకుడు మన ముఖ్యమంత్రి అని కొనియాడారు. మహిళా సంఘాలు రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న వడ్డీలేని రుణలు, పావలా వడ్డీ రుణాలను సద్వినియోగం చెసుకొని ఆర్థికంగా బలపడాలని సూచించారు. బిఆర్ఎస్ పరిపాలనలోనే రాష్ట్రంలోని మహిళలు ఆత్మగౌరవంతో జీవిస్తున్నారని తెలిపారు. చాలా కాలంగా ఎదురుచూ స్తున్న విఓఏ ల గౌరవ వేతనా లను పెంచి మహిళల పట్ల తన అభిమా నాన్ని కేసీఆర్ చాటుకున్నారని అన్నారు. సీఎం కేసీఆర్ రుణం తీర్చుకోలేనిదని, మహిళలు ఆత్మగౌరవంతో బతికే విధం గా చర్యలు తీసుకుంటున్న సీఎం కేసీఆర్ కి ప్రతీ ఒక్కరూ అండగా నిలవాలని పిలుపునిచ్చారు. ప్రజా ప్రతినిధు లు, మహిళా ప్రజా ప్రతినిధులు, మహిళా సంఘాల నాయకులు, పాల్గొన్నారు.

## కిట్స్ క్యాంపస్‌లోని సివిల్ సెమినార్ హాల్‌లో
## "మేకింగ్ ఆఫ్ యాన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హయ్యర్ స్టాండింగ్" విజయవంతం





**హసన్‌పర్తి, సెప్టెంబర్ 9, మనం న్యూస్ :** కిట్స్ వరంగల్ డిపార్ట్‌మెంట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ ఎంబిఎ విభాగము వారు కాకతీయ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ వరంగల్ (కిట్స్‌డబ్ల్యు) "మేకింగ్ ఆఫ్ యాన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హయ్యర్ స్టాండింగ్" అనే అనే అంశంపై చర్చ ప్రోగ్రాంను అధ్యాపకుల సాంకేతిక మేనేజ్‌మెంట్ నైపుణ్యాభివృద్ధి సామర్థ్యా ల కోసం కిట్స్ వరంగల్ క్యాంపస్‌లోని సివిల్ సెమినార్ హాల్‌లో నిర్వహించింది అని ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె అశోక్ రెడ్డి తెలిపారు. ఇట్టి ప్రోగ్రాంకు ముఖ్య అతిథి మార్కెటింగ్, మేనేజ్‌మెంట్ ప్రొఫెసర్, మాజీ డైరెక్టర్, మేనేజ్‌మెంట్ డెవలప్‌మెంట్ ఇన్‌స్టిట్యూట్ (ఎండిఐ), గురుగ్రామ్, హర్యానా రాష్ట్రం డాక్టర్ ముకుల్ పి గుప్తా హాజరై ప్రసంగించారు. మాజీ రాజ్యసభ ఎంపీ, కిట్స్ వరంగల్ చైర్మన్ కెప్టెన్ వి లక్ష్మీకాంతా రావు, కోశాధికారి పి నారాయణరెడ్డి, హుస్నాబాద్ నియోజకవర్గ ఎమ్మెల్యే, కిట్స్ వరంగల్ అడిషనల్ సెక్రెటరీ, వి సతీష్ కుమార్ కళాశాల కోసం ఫ్యాకల్టీ

-మిగతా 2లో

# కెసిఆర్ కృషితోనే జనగామ అభివృద్ధి

- 15 న వైద్య విద్యార్థుల తరగతుల ప్రారంభం
- మూడు నియోజకవర్గాల ప్రజలు భారీగా తరలి రావాలి
- జనగామలో హాట్రిక్ సాధించడం ఖాయం



**జనగామ, సెప్టెంబర్ 9, మనం ప్రతినిధి :** గత 60 సంవత్సరాలుగా చీకటిలో మగ్గుతున్న జనగామ ప్రాంతం కెసిఆర్ కృషి తోనే అభివృద్ధి చెందిందని జనగామ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి కొనియాడారు. తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి మాదిరిగానే దేశాన్ని అభివృద్ధి చేసేందుకు ముందడుగు వేస్తున్న కేసీఆర్ ను వెన్నుతట్టి ప్రోత్సహించాలని అన్నారు. రాష్ట్ర ఆకృతిని ఎలా బాగు చేసుకున్నామో దేశ ఆకృతిని కూడా అలా బాగు చేసేందుకు కేసీఆర్ నిరంతరం కృషి చేస్తున్నాడని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రతి గడపకు కేసీఆర్ సంక్షేమ పథకాలు చేరాయని దీంతో తెలంగాణ ప్రాంతం మరింత అభివృద్ధి చెందిందని చెప్పవచ్చని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా కొత్తగా నిర్మాణం చేపట్టుకుంటున్న ఏడు వైద్య కళాశాలలో ఈ నెల 15 న హైదరాబాద్ నుండి వర్చువల్ విధానంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట చంద్రశేఖర రావు చేతుల మీదుగా వైద్య

-మిగతా 2లో

## సీఎం కేసీఆర్‌తోనే
# తెలంగాణ పదిలం



**మొదటి పేజీ తరువాయి.....**సూచించారు. కాంగ్రెస్ అధికారంలో ఉన్నప్పుడు అభివృద్ధి ఎందుకు చేయలేదని, ఇప్పుడు చేస్తామంటే ఎలా నమ్ముతామని ప్రశ్నించారు. కాంగ్రెస్ ఇచ్చిన రూ 200 పింఛన్‌ను రూ 2 వేలకు పెంచింది కేసీఆర్ అని, కాంగ్రెస్ ఇప్పుడు రూ 4 వేలు ఇస్తామంటే ప్రజలు ఆలోచన చేయాలని కోరారు. ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్న రాష్ట్రాల్లో రూ.4 వేల పింఛన్ ఇచ్చి ఇక్కడ ప్రజలను ఓట్లు అడగాలని సూచించారు. వ్యవసాయానికి 3 గంటల కరెంట్ చాలని రైతును మళ్లీ గోసపెట్టే కార్యక్రమానికి తెర లేపారని ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణ అభివృద్ధిపై విషం చిమ్మే బీజేపీ నాయకు లు ముందుగా తాము పాలిస్తున్న రాష్ట్రా ల్లో తెలంగాణ పథకాలు ఎందుకు అమలు కావడం లేదో సమాధానం చెప్పాలని మంత్రి డిమాండ్ చేశారు. కాంగ్రెస్, బీజేపీల మోసపు మాటలు నమ్మి ప్రజలు ఆగం కావొద్దని కోరారు. సీఎం కేసీఆర్ నాయకత్వమే తెలంగాణకు శ్రీరామరక్ష అని ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి పునరుద్ఘాటించారు. తెలంగాణ సాధించిన నాయకుడు, ప్రజల కష్టాలు తెలిసిన నేత సీఎం కేసీఆర్ కావడం మనం చేసుకున్న అదృష్టమని అన్నారు. సిఎం కేసీఆర్ సహకారంతో నియోజకవర్గాన్ని ఎంతో అభివృద్ధి చేసుకున్నాము. మరొక్కసారి దీవించి అవకాశం కల్పిస్తే మరింత అభివృద్ధి చేస్తానని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు సుంకరి మనీషా శివకుమార్, ఆకులపల్లి మనోహర్, గద్దె బాబు,మార్కెట్ డైరెక్టర్ గోలి రాజయ్య, మండల రైతుబంధు కన్వీనర్ వీరాటి లింగారెడ్డి, సొసైటీ చైర్మన్లు దొంగల రమేష్, రడం శ్రీధర్, మాజీ జెడ్పీ కో ఆప్షన్ కొమ్ముల కిషోర్, నాయకులు గంగుల రమేష్, శ్రీనివాస్ రెడ్డి, పోగుల సంజీవ, మాజీ ఎంపిటిసి పిట్టల రజిత రాజు, మాడిశెట్టి స్వరూప రాజయ్య, గాదె బాబు, నాసం మల్లేశం, బోల్లం రాజయ్య పాల్గొన్నారు.



## కెసిఆర్ కృషితోనే
# జనగామ అభివృద్ధి

**మొదటి పేజీ తరువాయి...**విద్యార్థుల తరగతులు ప్రారంభించనున్నారని అన్నారు. జనగామ వైద్య కళాశాల తరగతులు మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆధ్వర్యంలో ప్రారంభం కానున్నాయని అన్నారు. ఇందుకుగా జనగామ జిల్లాలోని మూడు నియోజకవర్గాలకు సంబంధించిన ప్రజలు ప్రజాప్రతినిధులు నాయకులు భారీగా తరలిరావాలని పిలుపునిచ్చారు.ఎవరు ఎన్ని కుయుక్తులు పలికిన ఎవరెన్ని ఎత్తుగడలు వేసినా జనగామ శాసనసభ స్థానం ముత్తిరెడ్డిదేనని జనగామ నియోజకవర్గ ఎమ్మెల్యేగా హ్యాట్రిక్ సాధించడం ఖాయమని జనగామ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి ధీమా వ్యక్తం చేశారు . గత కొన్ని రోజులుగా జనగామ టిక్కెట్టు కోసం ఇద్దరు ఎమ్మెల్సీలు పోటాపోటీగా నేను వస్తున్నానంటే నేను వస్తున్నానని చెప్పుకోవడం కాదని అధిష్టానం నిర్ణయం మేరకు అందరం కలిసి పనిచేయాలని అన్నారు . ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు .

# మస్కట్‌లో కురిసిన దేవుని ప్రసన్నత





**-అద్భుతమైన వాక్యాన్ని అందించిన దైవజనులు డాక్టర్ జాన్ వెస్లీ**

శ్రీనగర్ కాలనీ, సెప్టెంబర్ 9, మనం న్యూస్ : దైవజనులు డాక్టర్ జాన్ వెస్లీ, బ్లెస్సీ వెస్లీ ఒమాన్ దేశం నుండి మస్కట్‌లో జరుగుచున్న సభలలో దేవుని వాక్యం అందిస్తున్నారు. వేలాదిమంది దేవుని ప్రజలు ఆ సభలలో పాల్గొని ఆత్మీయ దీవెనలు పొందుకున్నారు. సమస్త ఘనత మహిమ దేవునికి చెల్లునని అన్నారు.





## కిట్స్ క్యాంపస్‌లోని సివిల్ సెమినార్ హాల్‌లో
# "మేకింగ్ ఆఫ్ యాన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హయ్యర్ స్టాండింగ్" విజయవంతం

**మొదటి పేజీ తరువాయి....** సాంకేతిక యాజమాన్య మెళకువలు విజయవంతంగా నిర్వహించడం పట్ల ఎంబిఎ అధ్యాపక సమన్వయకర్తల బృందాన్ని అభినందించారు.

ఈ సందర్భంగా ముఖ్య అతిథి, హర్యానా రాష్ట్రం, గురుగ్రామ్, మార్కెటింగ్ అండ్ మేనేజ్‌మెంట్ ప్రొఫెసర్, మాజీ డైరెక్టర్, మేనేజ్‌మెంట్ డెవలప్‌మెంట్ ఇన్‌స్టిట్యూట్ (ఎండిఐ), డాక్టర్ ముకుల్ పి గుప్తా మాట్లాడుతూ స్టాండింగ్ అనేది ఇంపాక్ట్ లేదా ఇంపాక్ట్ ప్రభావం నుండి వస్తుంది తప్పులు, అపోహలు, కొలిచిన ఇంపాక్ట్ కోసం ప్రణాళిక, ఫోర్స్ క్షేత్ర అన్వేషణ, ఇంపాక్ట్ వ్యూహాన్ని రూపొందించడం ఇంపాక్ట్ యొక్క సూచికలు, గ్లోబల్ మార్కెట్‌లో మంచి అవకాశాలను పొందడానికి, ఇన్‌స్టిట్యూట్‌లో సగటు అధ్యాపకుల వయస్సు అనుభవం కోసం బిజినెస్, తార్కిక నైపుణ్యాలు, వ్యక్తుల మధ్య మెళకువలు, వ్యూహాత్మక నైపుణ్యాల గురించి విద్యార్థి సంఘానికి, విద్యార్థి తమ విమర్శనాత్మక ఆలోచనా నైపుణ్యాలను మెరుగుపరచుకోవాలని ఆయన సూచించారు. విద్యాపరమైన ప్రభావం (సంబంధిత లోటు), కార్యాచరణ ప్రభావం (చట్టబద్ధత లోటు), ఎకో సిస్టమ్ ప్రభావం (ఆమోదయోగ్యత లోటు), ఆర్థిక ప్రభావం (ఆదాయ లోటు), ఇమేజ్ ప్రభావం (రిఫరెన్స్ డెఫిసిట్)పై ఇన్‌స్టిట్యూట్ దృష్టి పెట్టాలి. ఇన్నిట్యూట్ ప్రశంసలలో అధ్యాపకులు, వారి ప్రేరణ, స్వేచ్ఛ, నియంత్రణ, ఫ్రెషర్లు, వారి ప్రభావం, చివరిది ఫండ్స్, వారి ప్రొవైడర్లు, అధ్యాపకులు ఇనిస్టిట్యూట్ లోటును అధిగమించగలరు, లక్ష్యాలలో దృష్టి, ఇల్లుజన్ ఉన్నాయి. దృష్టి అనేది దృశ్యమానం చేయడానికి కట్టుబడి ఉన్న కల. ఇమేజ్ అనేది సరసమైన దృష్టి కింద అవగాహన. ఇనిస్టిట్యూట్ రెండు స్తంభాల అయిన ప్రతిఘటన శక్తుల విశ్లేషణ, ప్రభావ శక్తుల విశ్లేషణపై నిలబడుతుంది. అనుభవం జ్ఞానాన్ని తెస్తుంది కానీ కొత్త జ్ఞానాన్ని తీసుకురాదు, ఈ రోజు నిన్నటి భవిష్యత్తు, రేపటి చరిత్ర అని సగర్వంగా తెలుపుతూ ఆయన ప్రసంగాన్ని ముగించారు.

ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె అశోక్ రెడ్డి మాట్లాడుతూ ఈ ఉపన్యాసం, మేనేజ్‌మెంట్ నైపుణ్యాభివృద్ధి టాక్ ఇనిస్టిట్యూట్ అభివృద్ధి కోసం అధ్యాపకులపై గొప్ప సానుకూల ప్రభావాన్ని సృష్టించింది. స్పష్టమైన డాక్యుమెంటేషన్‌తో ఇంపాక్ట్‌ను తప్పనిసరిగా స్వీకరించాలి. చాలా స్పష్టమైన సాంకేతిక ఆలోచనలను కలిగి ఉన్న మేము తగిన, ఉత్తమంగా సరిపోయే ఫ్రేమ్‌వర్క్‌పై పని చేస్తూ వున్నాము. సంతృప్తికి పరిమితి లేదు. అధ్యాపకులు అభివృద్ధి చెందుతున్న ఆధునిక సాంకేతిక రంగాలపై విజ్ఞానం, నైపుణ్యాలు పెంపొందించుకోవడానికి ఇది ఒక రకమైన యాజమాన్య సాంకేతిక వేదికగా నిలచింది. భవిష్యత్ కార్యాచరణలో అధ్యాపకుల మధ్య వినూత్న ఆవిష్కరణలు, వ్యవస్థాపకత సంస్కృతిని పెంపొందించడానికి ఇవి ఉపయోగపడతాయి అని సగర్వంగా తెలిపారు.

ఫార్మర్ రాజ్యసభ ఎంపీ, కిట్స్‌డబ్ల్యూ చైర్మన్ కెప్టెన్ వి లక్ష్మీకాంత రావు అధ్యక్ష ఉపన్యాసం ఇచ్చారు. ఈ కార్యక్రమం ఇనిస్టిట్యూట్ ప్రయోజనం కోసం విజ్ఞాన యోగ్యమైన సమాచారం, దూరదృష్టితో కూడిన సాంకేతిక ప్రదర్శన అని కొనియాడారు. నా అభిప్రాయం ప్రకారం, మేనేజ్‌మెంట్ అనేది విస్తృతమైన అంశం. అభ్యాసం ద్వారా ఏ రకమైన నిర్వాహక నైపుణ్యం సెట్ ను అయినా సాధించవచ్చు అని నేను భావిస్తున్నాను. అమెరికన్లు భారతదేశంలోని ఎండిఐ, కార్పొరేట్ హబ్, గురుగ్రామ్‌లో శిక్షణ తీసుకోవడం గొప్ప విషయం, ఇది మాకు విశ్వాసాన్ని ఇస్తుంది అని సగర్వంగా తెలిపారు. అధ్యాపకులకు బోధన, అభ్యాసంలో రాజీ లేదు, రాజీ వుండ కూడదు. అధ్యాపకులందరూ శాశ్వత అభ్యాసకులేనని కూడా ఆయన సూచించారు. టీచింగ్ చేయడం కోసం నేర్చుకోవడం నిరంతర సమగ్ర ప్రక్రియ, దానికి ముగింపు అనేది లేదు అని పేర్కన్నారు. ఈ కార్యక్రమంలో కిట్స్ వరంగల్ కోశాధికారి పి నారాయణ రెడ్డి, ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె అశోక్ రెడ్డి, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ ఎం కోమల్ రెడ్డి, రీసెర్చ్ అండ్ అకడమిక్ కోఆర్డినేటర్, ప్రొఫెసర్ ఆర్‌వి చలం, ఎంబిఎ విభాగాధిపతి డాక్టర్ వి నివేదిత రెడ్డి, కెమిస్ట్రీ అసోసియేట్ ప్రొఫెసర్, హెడ్, పిఎస్‌డి అండ్ పిఆర్‌ఓ డాక్టర్ డి ప్రభాకరా చారి, వివిధ విభాగాల విభాగాధిపతులు, డీన్ లు, కిట్స్ వరంగల్ యొక్క 270 మంది ఫ్యాకల్టీ, ఎంబిఎ అధ్యాపకులు, డాక్టర్ జి రత్నాకర్, డాక్టర్ పి సురేందర్, డాక్టర్ సునీత చక్రవర్తి, డా ఎస్ సారిక, శశాంక్, జైపాల్, సిబ్బంది పాల్గొన్నారు.

## మృతుని పార్థివ దేహానికి పూలమాలవేసి నివాళులర్పించిన దొంతి



**చెన్నారావుపేట, సెప్టెంబర్ 9, మనం న్యూస్ :** చెన్నారావుపేట మండలం తిమ్మరాయినిపహాడ్ గ్రామానికి చెందిన మాజీ జెడ్పిటిసి ఏటుకూరి బాలజోజి సోదరుడు ఏటుకూరి అర్లయ్య అనారోగ్యంతో మరణించగా విషయాన్ని తెలుసుకున్న ఏఐసీసీ సభ్యుడు నర్సంపేట మాజీ శాసనసభ్యుడు దొంతి మాధవరెడ్డి వారి స్వగృహానికి చేరుకొని మృతుని పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో వీరి వెంట జిల్లా కార్యదర్శి మొగిలి వెంకట్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మంద యాకయ్య గౌడ్, వర్కింగ్ ప్రెసిడెంట్ సర్పంచ్ సిద్దేన రమేష్, గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు ఏటుకూరి జయరాజ్, యువజన కాంగ్రెస్ మండల అద్యక్షులు బండి హరీష్, జోర్నెస్, పాపారావు, బుర్రి మోహన్, దాసరి కిషోర్, రషీద్, నిజాం, మంద విజయ్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే నన్నపనేని నరేందర్ ని మర్యాదపూర్వకంగా కలిసిన 26 ఆటో సంఘాల నేతలు

**వరంగల్ టౌన్, సెప్టెంబర్ 9, మనం న్యూస్ :** వరంగల్ ఆటోనగర్ కు చెందిన 26 సంఘాల నేతలు శనివారం ఆటోనగర్ ప్రెసిడెంట్ కన్నయ్య ఆధ్వర్యంలో శనివారం 'ఓ' సిటీలోని క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే నన్నపనేని నరేందర్ ని మర్యాదపూర్వకంగా కలిసి వరంగల్ తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థిగా రెండవసారి ఎంపికైన సందర్భంగా వారికి శుభాకాంక్షలు తెలిపారు. ఎమ్మెల్యే నరేందర్ గెలుపుకు కృషి చేసి తూర్పు నియోజకవర్గాన గులాబీ జెండా ఎగిరెవిదంగా పాటుపడతమని వారు తెలిపారు. ఈ సందర్భంగా ఆటో నగర్ వైస్ ప్రెసిడెంట్ ప్రవీణ్, ఎండి రియజోద్దీన్, ఇమ్రాన్, సాధిక్, నవాబ్ తదితరులు హాజరయ్యారు.

## శ్రీ భవాని ట్రేడింగ్ కంపెనీ ని ప్రారంభించిన ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్



**వరంగల్ టౌన్, సెప్టెంబర్ 9, మనం న్యూస్ :** వరంగల్ ఎస్ఆర్ నగర్ కట్ట మైసమ్మ గుడి దగ్గర శ్రీశైలం వీధిలో శ్రీరంగం కృష్ణ, రాము బ్రదర్స్ నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీ భవాని ట్రేడింగ్ కంపెనీ ప్రారంభోత్సవానికి వరంగల్ తూర్పు ఎమ్మెల్యే శనివారం హాజరై శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ గుండేటి నరేందర్, బిఆర్ఎస్ నాయకులు పల్లకొండ ప్రభాకర్, సోను, చిలువేరు పవన్, రాజశేఖర్, ముఖ్య నాయకులు హాజరయ్యారు.



# కాంగ్రెస్ పార్టీ అధిష్టానం అవకాశమిస్తే ఘన్‌పూర్‌లో గెలుస్తా

### -టికెట్ కోసం అధిష్టానాన్ని కోరా
### ప్రొఫెసర్ గాదే దయాకర్



**స్టేషన్ఘన్పూర్, సెప్టెంబర్ 9, మనం న్యూస్:** కాంగ్రెస్ పార్టీ అధిష్టానం ఆకాశం కల్పిస్తే స్టేషన్ఘన్పూర్ నియోజకవర్గము నుండి శాసన సభకు పోటీ చేస్తానని ప్రొఫెసర్ గాదే దయాకర్ అన్నారు. స్టేషన్ ఘన్పూర్ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గీసుకొండ మండలం ధర్మారం గ్రామానికి చెందిన నేను ఉన్నత చదువులు చదివానని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షునిగా పనిచేశానని కాంగ్రెస్ పార్టీలో అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించానని ఆయన అన్నారు. మాదిగ సామాజిక వర్గానికి చెందిన నేను నియోజకవర్గ ప్రజలకు నాకు పరిచయాలు ఉన్నాయని నేను ఈ ప్రాంత వాడినైనా అని గతంలో కూడా ఇక్కడ అనేక ఎన్నికలలో పనిచేశానని ఈసారి కూడా తప్పకుండా అధిష్టానం నన్ను గుర్తిస్తుందని నమ్మకం నాకున్నదని వారన్నారు. టికెట్ వచ్చినా రాకున్నా కాంగ్రెస్ పార్టీలో ఉండి ఈ ప్రాంత ప్రజల కోసం పనిచేస్తానని తప్పకుండా మీయొక్క నియోజకవర్గంలో నా వంతు సహకారాలు అందిస్తానని ప్రజలు ఆదరిస్తే తప్పకుండా ఇక్కడి నాయకత్వం నన్ను గెలిపిస్తుందని మిగతా పార్టీలలో ఉన్నటువంటి వ్యక్తుల కంటే ఎక్కువగా ఉన్నత చదువులు చదివానని డాక్టరేట్ పట్టా పొందానని వారన్నారు. ఆగస్టు 24 వ తేదీన హైదరాబాదులోని గాంధీభవన్లో టికెట్ కోసం పేరు నమోదు చేశానని అధిష్టానం పరిశీలనలో నాకే వస్తే అప్పుడు ప్రజల వద్దకు వచ్చి ఓట్లు అడుగుతానని కాంగ్రెస్ పార్టీ తోటే నేను ఉంటానని ఇతర పార్టీల నాయకులు పిలిచి టిక్కెట్ ఇచ్చినా కూడా నేను వెళ్ళనని ఆయన అన్నారు. ఈ సమావేశంలో గుర్రం తిమోతి ఇతర నాయకుడు పాల్గొన్నారు.

# కాళోజీ నారాయణ రావు విగ్రహం ఏర్పాటు చేస్తా





### -ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్

**వరంగల్ పోచమ్మ మైదాన్, సెప్టెంబర్ 9, మనం న్యూస్ :** ప్రజాకవి పద్మభూషణ్ కాళోజీ నారాయణరావు 109 వ జయంతి సందర్భంగా ఆల్ బ్రహ్మిన్ ఆఫీషల్స్ అండ్ ప్రొఫెషనల్ అసోసియేషన్ (ఏబిఓపిఏ) ఇండియన్ మెడికల్ అసోసియేషన్ వరంగల్ వారు సంయుక్తంగా పోచమ్మ మైదాన్ రత్న హోటల్ ఎదురుగానున్న కెమిస్ట్ భవన్ లో ఏర్పాటు చేసిన ఉచిత మెగా వైద్య శిబిరానికి వరంగల్ తూర్పు ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ ముఖ్య అతిథిగా హాజరై కాళోజీ నారాయణ రావు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి అనంతరం జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మహాకవి పద్మభూషణ్ కాళోజీ నారాయణరావు జయంతి సందర్భంగా ఉచిత మెగా వైద్య శిబిరం ఏర్పాటు చేసిన ఆడోపా. ఐఎంఏ వారిని ఎమ్మెల్యే అభినందించారు. తెలంగాణ ఉద్యమంలో కాళోజీ నారాయణ రావు పాత్ర ఎనలేనిదని ఆయన కవిత్వాలు ఆంధ్ర పాలకులపై ఆయన వ్యంగ్యాస్త్రాలతో చురుకులంటించే వారని ఆయన కవిత్వాలు ఎందరినో ప్రేరేపించి ఉద్యమాన ఉత్తేజపరిచేవని ఎమ్మెల్యే అన్నారు. వరంగల్ తూర్పు నియోజకవర్గాన కాళోజీ నారాయణ రావు స్మరించుకునే విధంగా గొప్పగా జంక్షన్ లో విగ్రహ ఏర్పాటు చేస్తామని ఎమ్మెల్యే తెలిపారు.హన్మకొండలో కాళోజీ నారాయణ రావు విగ్రహం, ఆడిటోరియం నిర్మాణం జరుగుతున్నదన్నారు. విద్య వైద్యంలో ముందు ఉన్నామని ఉర్సులో కళాక్షేత్రం ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఈ ప్రాంతంలో ఉన్న కవులను, కళాకారులను, నాయకులను గొప్పగా గౌరవించుకుంటామని రాబోవు కాలంలో బిఆర్ఎస్ నాయకులు వద్దిరాజు గణేష్ కు సముచిత స్థానం కల్పిస్తామని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఎంహెచ్ఓ వెంకటరమణ, స్టేట్ జనరల్ సెక్రటరీ బండ్ల మోహన్ రావు, ఐఎంఏ ప్రెసిడెంట్ రాకేష్, బిఆర్ఎస్ నాయకులు వద్దిరాజు గణేష్, వద్దిరాజు వెంకటేశ్వర్లు, కార్పొరేటర్ బస్వరాజు కుమార్, పిఏసిఎస్ చైర్మన్ విజయభాస్కర్ రెడ్డి, మాజీ కార్పొరేటర్ యెలుగం లీలావతి సత్యనారాయణ, బిఆర్ఎస్ నాయకులు చిప్ప వెంకటేశ్వర్లు, అజిత్ మహమ్మద్, సంత్, రామచందర్, నరేష్, డాక్టర్లు సంధ్యారాణి, కీర్తి, సునీత్ రెడ్డి, డివిజన్ అధ్యక్షులు కంచర్ల శివ, బొల్లు సతీష్ తదితరులు హాజరయ్యారు.

# బిఆర్ఎస్‌లో చేరిన కాంగ్రెస్ కార్యకర్తలు



**నెక్కొండ, సెప్టెంబర్ 9, మనం న్యూస్ :** బిఆర్ఎస్ రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి పనులు, సంక్షేమ కార్యక్రమాలకు నర్సంపేట నియోజక వర్గంలోని ఎంతోమంది ఆకర్షితులై గులాబీ గూటికి చేరడం జరుగుతుంది, కేసిఆర్ సర్కారుతోనే అభివృద్ధి సాధ్యమవుతుందని జనం బలంగా నమ్ముతున్నారని నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి అన్నారు. ఈ నమ్మకంతోనే నెక్కొండ దేవుని తండా గ్రామం నుండి కాంగ్రెస్ పార్టీకి చెందిన వాంకుడొత్ భద్రు, తిరుపతి, యాకన్న, వెంకన్న, రాము, శ్రీను, మోహన్, గన్ని, మూడు రమేష్, గుగులోత్ యాకుబ్, సభావత్ మల్లన్న, వాంకుడొత్ యాకుబ్, బానోత్ సందీప్, సంతోష్ లతో పాటు పలువురు కార్యకర్తలు బిఆర్ఎస్ పార్టీలో చేరడం జరిగింది.అదేవిధంగా వీరితో పాటు దీక్షకుంట గ్రామం నుండి కాంగ్రెస్ పార్టీకి చెందిన ఎండి అక్రమ్ పాషా, కోర మల్లయ్య, తోట రాజ్ కుమార్, తోట రణధీర్, ఎస్కె రఫియా, చీర దేవకి లతో పలువురు బిఆర్ఎస్ లో చేరడం జరిగింది. నూతనంగా పార్టీలోకి చేరిన వారికి ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి గులాబీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించి శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో ఎంపిపి, ఎంపిటిసి, సర్పంచ్, క్లస్టర్ బాధ్యులు, పార్టీ ముఖ్య నాయకులు, గ్రామ పార్టీ అధ్యక్షులు, వార్డు సభ్యులు, ఇతర ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## కాళోజీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన నాయకులు, అధికారులు



వరంగల్, సెప్టెంబర్ 9, మనం ప్రతినిధి : ప్రజా కవి పద్మ విభూషణ్ కాళోజీ నారాయణరావు 109 వ జయంతి సందర్భంగా కాళోజీ జంక్షన్ నందు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్, వరంగల్ నగర పోలీసు కమీషనర్ ఏవి రంగనాథ్, వరంగల్ జిల్లా కలెక్టర్ పి ప్రావీణ్య, మున్సిపల్ కమీషనర్ షేక్ రిజ్వాన్ భాషా, వరంగల్ జిల్లా అదనపు కలెక్టర్లు శ్రీ వత్స, అశ్విని తానాజీ పూలమాలలు వేసి నివాళులర్పించారు.

## ఘనంగా కాళోజి నారాయణరావు జయంతి



నర్సంపేట, సెప్టెంబర్ 9, మనం న్యూస్ : కాళోజి నారాయణరావు జయంతి సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాలవేసి నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి నివాళులర్పిస్తూ, తెలంగాణ సమాజం కొరకు వారు చేసిన త్యాగ స్ఫూర్తిని స్మరించుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ ప్రజల ప్రతీ ఉద్యమం యొక్క ప్రతిధ్వనిగా కాళోజీ కొనియాడబడ్డాడు, అతనొక రాజకీయ, సాంఘిక చైతన్యాల సమాహారం, కవిత్వం వ్రాసిన ప్రజాకవి, హక్కులడిగిన ప్రజల మనిషి, ఉద్యమం నడిపిన ప్రజావాది, మొత్తంగా తెలంగాణ జీవిత చలనశీలి కాళోజీ అని అన్నారు. పుట్టుక, చావులు కాకుండా బతుకంతా తెలంగాణ కిచ్చిన మహనీయుడు, అతనొక స్వాతంత్ర్యసమరయోధుడు, తెలంగాణా ఉద్యమాన్నే ఊపిరిగా బ్రతికిన మహానీయుడు "జయహెూ కాళోజి." ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే తోపాటు నియోజకవర్గ నాయకులు, ఇతర ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## నిరుపేద విద్యార్థికి ఎమ్మెల్యే అరూరి ఆర్థిక సహాయం



పర్వతగిరి, సెప్టెంబర్ 9, మనం న్యూస్ : పర్వతగిరి మండలం అన్నారం గ్రామానికి చెందిన గొల్లపల్లి మహేందర్ కుమార్తె గొల్లపల్లి అశ్వితశ్రీ కి అగర్తల లోని ఎన్ఐటి లో సీటు సాధించింది. అయితే కళాశాల ఫీజు చెల్లించేందుకు తగిన ఆర్థిక స్థోమత లేక ఇబ్బంది పడుతున్న విషయం ఎమ్మెల్యే దృష్టికి వచ్చిన వెంటనే స్పందించిన అరూరి గట్టుమల్లు మెమోరియల్ ఫౌండేషన్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ వరంగల్ జిల్లా అధ్యక్షులు, వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే అరూరి రమేష్, అరూరి గట్టుమల్లు ఫౌండేషన్ ద్వారా కళాశాల ఫీజు నిమిత్తం 32 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని విద్యార్థిని తండ్రి కి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో అందజేశారు.

## ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్‌ని మర్యాదపూర్వకంగా కలిసిన పారిశుద్ధ్య కార్మికులు



వరంగల్ శివనగర్, సెప్టెంబర్ 9, మనం న్యూస్ : గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ పారిశుద్ధ కార్మికులు తెలంగాణ మున్సిపల్ కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ వర్కర్స్ ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో శనివారం శివనగర్ లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ ని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పారిశుద్ధ్య కార్మికులను రెగ్యులర్ చేసి తమ వేతనం పెంచాలని ఎమ్మెల్యేకు వినతి పత్రం అందజేసారు. సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే నరేందర్ తమ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని హామీ ఇచ్చారు. తాను మేయర్ గా ఉన్నప్పుడు పారిశుద్ధ్య కార్మికులకు ఎంతో తోడ్పాటునందించానని తమ వేతనం పెరిగేందుకు కృషి చేసానని ఎమ్మెల్యే తెలిపారు. ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రి కేటీఆర్ మన పారిశుద్ధ్య కార్మికులను కడుపులో పెట్టుకొని చూసుకుంటున్నారని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా కమిటీ అధ్యక్షులు గాదె కుమార్, ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్, కోశాధికారి రాంమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## రిటైర్డ్ ఉద్యోగుల సమస్యను తక్షణ పరిష్కారం చేసిన ఎమ్మెల్యే





వరంగల్ శివనగర్, సెప్టెంబర్ 9, మనం న్యూస్ : వరంగల్ జిల్లా పెన్షనర్స్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో 41 వ డివిజన్ శంబునిపేటలోని ఆర్ఆర్ గార్డెన్స్ లో సమావేశమవ్వడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే నరేందర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రజాకవి కాళోజీ నారాయణ రావు జయంతిని పురస్కరించుకుని వారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సమావేశంలో ఎమ్మెల్యే నరేందర్ కు పెన్షనర్స్ తమ సమస్యలను, డిటిఓ భవనం హన్మకొండలో ఉండడం వలన ఇబ్బంది కలుగుతుందని తెలపగా తక్షణమే స్పందించిన ఎమ్మెల్యే వెంటనే అక్కడిక్కడే వారి సమస్యను పరిష్కారం చూపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ జిల్లాల విభజన జరిగిన తరువాత డిటిఓ కార్యాలయం హన్మకొండలో ఉందని ఆ కార్యాలయాన్ని వరంగల్ కు మార్చి నియోజకవర్గ పెన్షనర్స్ కు సౌకర్యంగా ఉండేలా ఏర్పాటు చేయాలనే సంకల్పంతో గత కొద్దీ నెలలుగా మంత్రి హరీష్ రావు తో సంప్రదింపులు జరపడం జరిగిందని పెన్షనర్స్ కు కావాల్సిన పక్కా భవనం ఏర్పాటు చేసుకుంటూ తాత్కాలికంగా భవనాన్ని కిరాయి తీసుకొని అందులో ఎస్టిఓ కార్యాలయం కార్యకలాపాలను ఆ భవనంలో జరిగే విదంగా చూస్తామని ఆ భవనానికి సంవత్సరానికి కావల్సిన కిరాయిని తానే వ్యక్తిగతంగా చెల్లిస్తానని, ఏడాది లోపు నూతన భవన నిర్మాణం పూర్తి చేసి వారికి అందిస్తామని ఎమ్మెల్యే తెలిపారు. పెన్షనర్స్ కోసం కట్టబోయే భవనంలో లైబ్రరీ, హాల్, లిఫ్ట్ తోపాటు అన్ని సౌకర్యాలతో జిల్లాలలో పెన్షనర్స్ కు ఎక్కడ లేని విధంగా భవనం ఏర్పాటు చేస్తామని వాళ్ళ బిడ్డగా మాట ఇస్తున్నానని ఎమ్మెల్యే తెలిపారు. ఈ సందర్భంగా తమ సమస్యలకు తక్షణ పరిష్కారం చూపిన ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ పోశాల పద్మస్వామి గౌడ్, పెన్షనర్స్ అధ్యక్షులు ఐలసాగరం రామనాధం, జిల్లా అధ్యక్షులు ఉప్పలయ్య, జన్ను జకరియా, పులి సారంగం, శోభన్, డివిజన్ అధ్యక్షులు ఈదుల రమేష్, కలకోట రమేష్, బజ్జూరి రవి, ఈదుల భిక్షపతి, పగిడిపల్లి పద్మ, ఎండి సలావుద్దీన్, చలమల్ల సత్యనారాయణ, వడ్లకొండ జగన్నాథం, కోట యాదగిరి, ఎండి అహ్మద్ ఖాన్, నియోజకవర్గం రిటైర్డ్ ఉద్యోగులు హాజరయ్యారు.

# జర్నలిస్టుల సేవలు అద్భుతమైనవి

**-సమాజ హితులు పాత్రికేయులు**

**-వాసవి వనిత గ్రేటర్ క్లబ్ ఆధ్వర్యంలో పాత్రికేయులకు సన్మానం**

**-జనగామ మున్సిపల్ చైర్ పర్సన్ జమున**



జనగామ, సెప్టెంబర్ 9, మనం ప్రతినిధి : నిజాన్ని నిర్భయంగా వెలికి తీసి ప్రజల శ్రేయస్సు కోరే జర్నలిస్టుల సేవలు అద్భుతమైనవని సమాజంలో అన్ని వర్గాల హితం కోరే వారు పాత్రికేయులని, వారిని గౌరవించడం అభినందనీయం అని జనగామ మున్సిపల్ చైర్‌పర్సన్ పోకల జమున అన్నారు. వాసవి వనితా గ్రేటర్ క్లబ్ ఆద్వర్యంలో శనివారం ఉదయం బానాపురం ఆంజనేయ స్వామి దేవాలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సన్మానోత్సవంలో ఆమే ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. క్లబ్ అధ్యక్షురాలు డా మాధంశెట్టి వరూధిని అధ్యక్షతన జరిగిన సమావేశంలో జనగామ పట్టనానికి చెందిన 25 మంది పాత్రికేయులను సన్మానించారు. వాసవి వనితా గ్రేటర్ క్లబ్ చేస్తున్న సేవా కార్యక్రమాల గురించి కార్యక్రమ వ్యాఖ్యాత, విస్తరణ అధికారి డా గంగిశెట్టి ప్రమోద్ కుమార్ వివరించారు. సన్మాన గ్రహీతల పక్షాన స్పందించిన సీనియర్ జర్నలిస్టు కన్న పరశురాములు మాట్లాడుతూ వాసవి వనితా గ్రేటర్ క్లబ్ సభ్యుల సేవానిరతిని అభినందించారు. సేవా కార్యక్రమాలతో పాటు ఆచరించే కార్యక్రమాలలో భాగంగా పాత్రికేయుల సేవలను గుర్తిస్తు వారిని ప్రోత్సహించడం మీ ఔదార్యానికి నిదర్శనమని అన్నారు. పాత్రికేయులు సమాజ హితం కోరే విధంగా పనిచేసే వారిని సమాజం గుర్తిస్తుంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో క్లబ్ కార్యదర్శి గంగిశెట్టి అనుజ, పుర ప్రముఖులు, పోకల లింగయ్య, పజ్జూరి గోపయ్య, జయహరి, మర్యాల అశోక్, నగబంది రవీందర్, బేజుగం బిక్షపతి, పడకంటి రవీందర్, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

# ఇచ్చిన హామీలు నెరవేర్చని ఎమ్మెల్యే

## -రాబోయే ఎన్నికలలో గెలిచేది బిజెపి పార్టీ



**పరకాల, సెప్టెంబర్ 9, మనం న్యూస్ :** పరకాల బిజెపి రూరల్ కార్యాలయంలో రూరల్ అధ్యక్షుడు పుట్ట రవీందర్ ఆధ్వర్యంలో శనివారం రోజు విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ పెసరు విజయ్ చందర్ రెడ్డి, డాక్టర్ సిరంగి సంతోష్ కుమార్, గుజ్జ సత్యనారాయణ రావు, కచం గురు ప్రసాద్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా విజయ్ చందర్ రెడ్డి, సంతోష్ కుమార్ లు మాట్లాడుతూ పరకాల ఎమ్మెల్యే మూడోసారి నిలబడిన అభ్యర్థి చల్లా ధర్మారెడ్డి ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చలేదని నెరవేర్చకుండా ఏవిధంగా ఎన్నికల్లో పోటీ చేస్తారని ప్రశ్నించారు. గెలిచిన వెంటనే నిరుద్యోగులకు 3016 రూపాయల నిరుద్యోగ భృతి ఇస్తామని హామీ ఇచ్చి ఇప్పటివరకు నెరవేర్చకపోవడం సిగ్గుచేటని అన్నారు. దళిత బంధు, బిసి బందు, గృహలక్ష్మి లాంటి సంక్షేమ పథకాలు ఎమ్మెల్యే అనుచరులకే ఇస్తున్నాడని నిజమైన లబ్ధిదాలకు ఇవ్వడం లేదని ఎద్దేవ చేశారు. కేంద్ర ప్రభుత్వం ఇస్తున్న పథకాలను తెలంగాణ సంక్షేమ పథకాలకు మళ్ళించాడని కేంద్ర ప్రభుత్వం బొమ్మ పెట్టకుండా మొత్తం తానే చేశాడని కేసీఆర్ చేయడం విడ్డూరమని అన్నారు. పరకాల నియోజకవర్గం, తెలంగాణ రాష్ట్రంలో రాబోయేది బిజెపి ప్రభుత్వమని బిజెపి ప్రభుత్వం వస్తే ప్రజలకు సంక్షేమ పథకాలు ప్రతి ఒక్కరికి లబ్ధి చేకూరుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పరకాల మండల ప్రధాన కార్యదర్శి జంగిలి రాజేందర్ రావు, హనుమకొండ జిల్లా కార్యదర్శి, పరకాల రూరల్ మండల ఇంచార్జి ఎర్రం రామన్న, జిల్లా కిసాన్ మోర్చా ఉపాధ్యక్షులు కొమ్మిడి మహేందర్ రెడ్డి, బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షులు దయ్యాల దేవరాజు, బీజేవైఎం జిల్లా అధికార ప్రతినిధి కట్టగాని శ్రీకాంత్ గౌడ్, కిసాన్ మోర్చా మండల అధ్యక్షులు వీరస్వామి గౌడ్, జిల్లా మెడికల్ సెల్ కన్వీనర్ కాసగాని రాజకుమార్, బీజేవైఎం మండల అధ్యక్షులు కాసాగాని సాయికుమార్, బూత్ అధ్యక్షులు, శక్తి కేంద్రం ఇంచార్జిలు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# నియోజకవర్గం బిజెపి ఎమ్మెల్యే టికెట్ కు తీగల భరత్ గౌడ్ దరఖాస్తు



**హసన్‌పర్తి, సెప్టెంబరు 9, మనం న్యూస్ :** తెలంగాణలో అతి త్వరలో జరిగే అసెంబ్లీ ఎన్నికల దృశ్య హుస్నాబాద్ అసెంబ్లీ నియోజకవర్గం నుండి బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి టికెట్ కోసం హనుమకొండ బీజేవైఎం జిల్లా అధ్యక్షులు తీగల భరత్ గౌడ్ శనివారం హైదరాబాద్ లోని బిజెపి కార్యాలయంలో దరఖాస్తు చేసుకున్నారు. ఈ సందర్భంగా తీగల భరత్ గౌడు మాట్లాడుతూ హుస్నాబాద్ అసెంబ్లీ నియోజకవర్గంలోని ఎమ్మెల్యే టికెట్ కోసం అసెంబ్లీ పరిధిలోని అన్ని మండలాల బిజెపి నాయకుల, కార్యకర్తల సహకారంతో బీసీ సామాజిక వర్గం నుండి హుస్నాబాద్ అసెంబ్లీ స్థానానికి హనుమకొండ జిల్లా బిజెపి అధ్యక్షులు రావు పద్మ ఆశీస్సులతో ఈరోజు రాజధాని లోని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే టికెట్ కోసం దరఖాస్తు చేసుకున్నట్లు ఆయన తెలిపారు. తీగల భరత్ గౌడు విద్యార్థి దశ నుండి ఏబీవీపీలో చురుగ్గా పాల్గొని పలు సమస్యలపై పని చేశారు. అనేకమంది విద్యార్థుల ఫీజుల సమస్యలపై తెలంగాణ ఉద్యమంలో చురుగ్గా పాల్గొన్నట్లు తెలిపారు . 2013లో బీసీ రక్షణ సమితి ఉమ్మడి జిల్లాల అధ్యక్షులుగా పని చేశారు. 2015లో తెలంగాణ గౌడ సంఘం వరంగల్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ గా ఎన్నికై గౌడల హక్కుల కొరకు అనేక పోరాటాలు చేసినట్లు తెలిపారు. సామాజిక స్పృహ కలిగిన వ్యక్తిగా తనను గెలిపిస్తే నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తానని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# కల్లుగీత కార్మిక సంఘం మండల నూతన కమిటీ ఎన్నిక



**కాజీపేట, సెప్టెంబర్ 9, మనం న్యూస్ :** తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం హనుమకొండ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కాజీపేట మండల నూతన కమిటీని ఎన్నుకున్నట్లు హనుమకొండ జిల్లా అధ్యక్షుడు గౌని సాంబయ్య గౌడ్, సహయ కార్యదర్శి, సోషల్ మీడియా జిల్లా కన్వీనర్ బుర్ర శ్రీనివాస్ గౌడ్ లు తెలిపారు. శనివారం మడికొండ రేణుక ఎల్లమ్మ దేవాలయ ప్రాంగణంలో మడికొండ గౌడ సంఘం ఆధ్వర్యంలో కమిటీ ఎన్నిక నిర్వహించారు. ఈ సందర్భంగా నూతన కమిటీలో మండల గౌరవ అధ్యక్షుడిగా కుర్ర రవి గౌడ్ (సోమిడి), మండల గౌరవ సలహాదారుడిగా మడికొండ గౌడ సొసైటి అధ్యక్షుడు బుర్ర రాజ్ కుమార్ గౌడ్ (మడికొండ), మండల అధ్యక్షుడిగా మోడెం రాజేందర్ గౌడ్ (మడికొండ), కార్యదర్శిగా రాంపూర్ సొసైటీ అధ్యక్షుడు వీరాంజనేయులు గౌడ్, ఉపాధ్యక్షులుగా బండి రంజిత్ కుమార్ గౌడ్ (రాంపూర్), బండి సురేష్ గౌడ్ (టేకులగూడెం), గంగాపురం వేణు గౌడ్ (తరాల పల్లి) లను, సహాయక కార్యదర్శులుగా సట్ల నర్సింగ్ గౌడ్ (మడికొండ), నర్మెట సుధాకర్ (కడిపికొండ), బండి చరణ్ గౌడ్ (టేకులగూడెం) కార్యవర్గ సభ్యులుగా బండి రాజు, నాగపూరి బ్రహ్మం, బండి రాజేష్, మడ్డి రాజారాం, సోషల్ మీడియా ఇంచార్జిలుగా గడ్డం రవీందర్ గౌడ్, బుర్ర సతీష్ గౌడ్, మాచర్ల క్రాంతి కుమార్ గౌడ్ లను ఎన్నుకున్నట్టు వారు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యుడు మాచర్ల సదానందం, మడికొండ, రాంపూర్, తరాలపల్లి, సోమిడి గౌడసంఘం డైరెక్టర్లు, సభ్యులు, గీత కార్మికులు పాల్గొని నూతన కార్యవర్గానికి అందరూ శుభాకాంక్షలు తెలియజేశారు.

## బిజెపి కార్యాలయంకు తరలిన కాజీపేట నాయకులు



**కాజీపేట, సెప్టెంబరు 9, మనం న్యూస్ :** హైదరాబాద్ నాంపల్లిలోని బిజెపి రాష్ట్ర కార్యాలయంలో వరంగల్ పశ్చిమ నియోజకవర్గం బిజెపి అభ్యర్థిగా దరఖాస్తు చేయడానికి బిజెపి హనుమకొండ జిల్లా కాజీపేట నాయకులతో కలిసి శనివారం ఓరుగల్లు ప్రజల ఇలవేల్పు భద్రకాళీ అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారి ఆశీస్సులతో భారీ కార్ల కాన్వాయ్ తో ర్యాలీగా వెళ్లి దరఖాస్తును బిజెపి హనుమకొండ జిల్లా అధ్యక్షురాలు రావు పద్మ కేంద్ర కార్యాలయంలో అందజేశారు. ఈ కార్యక్రమంలో కాజీపేట నుండి జిల్లా ఉపాధ్యక్షుడు చిర్ర నర్సింగు గౌడ్, సీనియర్ నాయకులు గుంటి కుమారస్వామి, కాయిత రాజ్ కుమార్ యాదవ్ ,అధికార ప్రతినిధి చాంద్ పాషా, సుంచు వేణు, విజయ్, ప్రశాంత్, రమేష్, చిలువేరు చిరంజీవి, కోల జీవన్, శ్రీనివాస్, మామిడాల నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

## చేపల వేటకు వెళ్లి వ్యక్తి మృతి

### -దర్యాప్తు చేపట్టిన ఎస్సై గట్ల సుధాకర్..



**టేకుమట్ల, సెప్టెంబర్ 9, మనం న్యూస్ :** జయశంకర్ భూపాలపల్లి జిల్లా టేకుమట్ల మండలం పంగిడి పల్లి గ్రామానికి చెందిన పురాణం భవాని తండ్రి పెద్ద రాజ పోషం వయసు 42 కాటిపాపల కులానికి చెందిన వ్యక్తి చాపల వేటకు చలి వాగు వద్దకు వెళ్లి మృతి చెందిన ఘటన టేకుమట్ల మండలంలో చోటు చేసుకుంది టేకుమట్ల ఎస్సై గట్ల సుధాకర్ వివరాల ప్రకారం గత ఐదు రోజుల నుంచి కురుస్తున్న వర్షాల కారణంగా చలి వాగులో భారీ వరద వస్తున్నా లెక్కచేయకుండా చాపల వేటకు వెళ్లి ప్రమాదవశాత్తు చలి వాగులో పడి మృతి చెందినట్లు ఎస్సై గట్ల సుధాకర్ తెలిపారు. మృతుడి భార్య స్వరూప ఫిర్యాదు మేరకు దర్యాప్తు చేపట్టినట్లు తెలిపారు.


## పోచమ్మ ఆలయ అభివృద్ధికి ఎమ్మెల్యే కృషి చేయాలి

### -ఆలయ అభివృద్ధికి కృషి చేయాలని కోరిన కమిటి సభ్యులు



**ఖిలా వరంగల్, సెప్టెంబర్ 9, మనం న్యూస్ :** ఖిలా వరంగల్ తూర్పు కోట శ్రీ పోచమ్మ ఆలయ కమిటీ సభ్యులు 'ఓ' సిటీ లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ ని మర్యాదపూర్వకంగా కలిసి ఖిలా వరంగల్ లోని పోచమ్మ ఆలయ అభివృద్ధికి కృషి ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ కోరారు. సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే పోచమ్మ దేవాలయ అభివృద్ధి చేస్తామని వారికి హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా మాజీ కార్పొరేటర్ బయ్య స్వామి, జెడ్ ఆర్సిసి మెంబర్ చింతాకుల సునీల్, పోచమ్మ దేవాలయ చైర్మెన్ సిరబోయిన వాసుదేవ్, కార్యదర్శి సిరబోయిన ఎల్లయ్య, ప్రధాన కార్యదర్శి ముడుత లింగమూర్తి, బిఆర్ఎస్ డివిజన్ అధ్యక్షులు సంగరబోయిన విజయ్, సంగరబోయిన ఉమేష్ తదితరులు హాజరయ్యారు

# తలసేమియా బాధితుల కోసం రెడ్ క్రాస్ బ్లడ్ సెంటర్‌లో రక్తదాన శిభిరం



**హనుమకొండ సుబేదారి, సెప్టెంబర్ 9, మనం న్యూస్ :** ఎన్ఎస్ఎస్ ఫౌండేషన్ గౌరవ అధ్యక్షుడు గుజ్జారి శ్రీధర్ బాబు తనయుడు గుజ్జారి యశోరామ్ పుట్టినరోజు సందర్బంగా తలసేమియా బాధితులను కాపాడేందుకు ఎన్ఎస్ఎస్ ఫౌండేషన్ వరంగల్ వ్యవస్థాపక అధ్యక్షుడు నరేంద్ర నాగవెళ్లి వారి అద్వర్యంలో రెడ్ క్రాస్ బ్లడ్ సెంటర్ లో సెప్టెంబర్ 9, 2023 శనివారం రక్తదాన శిభిరంను ఏర్పాటు చేయడం జరిగినది. ఈ రక్తదాన శిబిరానికి అతిదులుగా హనుమకొండ రెడ్ క్రాస్ వైస్ చైర్మన్ పెద్ది వెంకటనారాయణ గౌడ్, జిల్లా పాలకవర్గ సభ్యులు పుల్లూరు వేణుగోపాల్ విచ్చేసి ప్రారంభించి రక్తదాతలకు సర్టిఫికెట్లు అందచేయడం జరిగినది. ఈ రక్తదాన శిబిరానికి ముఖ్య అతిథిగా వచ్చిన వరంగల్ వైస్ చైర్మన్ పెద్ది వెంకటనారాయణ గౌడ్ మాట్లాడుతూ ఇతరుల ప్రాణాలను కాపాడేందుకు తమ రక్తాన్ని దానం చేసిన రక్తదాతలను అబినందించినారు. తలసేమియా బాధితులను కాపాడేందుకు రక్తదాన శిబిరం ఏర్పాటుచేసిన ఎన్ఎస్-ఎస్ ఫౌండేషన్ గౌరవ అధ్యక్షుడు గుజ్జారి శ్రీధర్ బాబు ఎన్ఎస్ఎస్ ఫౌండేషన్ నాగవెళ్ళి నరేందర్ కు కృతజ్ఞతలు తెలియచేసినారు. ఈ సందర్బంగా ఎన్ఎస్ఎస్ ఫౌండేషన్ వారు ప్రతి మూడునెలలు ఒకసారి రక్తదాన శిబిరం ఏర్పాటు చేస్తామని తెలిపారు. ఈ రక్తదాన శిబిరంలో నాగవెళ్ళి సరిత, నాగవెళ్ళి సాయి సిద్దాంత్, ట్రాన్సజెండర్ లీడర్ రంజిత, రెడ్ క్రాస్ డాక్టర్ టి మదన్ మోహన్ రావు, యువ నేతాజీ ఫౌండేషన్ వరంగల్ పోలీస్ కానిస్టేబుల్ కన్నె రాజు (స్విమ్మర్ రాజు), రెడ్ క్రాస్ గుల్లెపెల్లి శివకుమార్, పాము రాజు, విద్యాసాగర్, వెంకటేష్, రెడ్ క్రాస్ సిబ్బంది రక్తదాతలు పాల్గొన్నారు.

# బరితెగించి మాట్లాడడం కాదు..బరాబర్ మాట్లాడాలి

**-మీ పార్టీ నాయకులకు సైతం పరిహారం మంజూరు అయింది**

**-ఉద్యమ నాయకుడు..ప్రజల కష్టాలు తెలిసినవాడు..కాబట్టే పంట నష్టపరిహారం సాధించాడు**

**-మా నాయకుడు పెద్దిని విమర్శిస్తే ప్రజలే మీకు బుద్ది చెబుతారు**



**చెన్నారావుపేట, సెప్టెంబర్ 9, మనం న్యూస్ :** ఈ ఏడాది కురిసిన రాళ్ళ వానల వల్ల పంటలు నష్టపోయిన రైతులకు ముఖ్యమంత్రి కేసీఆర్ ని ఒప్పించి నియోజకవర్గ రైతాంగానికి పరిహారం ఇప్పించిన ఘనత ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డిదేనని చెన్నారావుపేట మండల బిఆర్ఎస్ పార్టీ కన్వీనర్ కంది కృష్ణారెడ్డి,రైతు బంధు సమితి మండల కన్వీనర్ బుర్రి తిరుపతి లు అన్నారు.శనివారం మండల పార్టీ కార్యాలయంలో జరిగిన పాత్రికేయుల సమావేశంలో వారు మాట్లాడుతూ ఏనాడు రైతుల గురించి కనీస ఆలోచన చేయని కాంగ్రేస్ నాయకులు పంట నష్టపరిహారం విషయంలో కొందరికి రాలేదనే కారణంతో ధర్నాలు చేయడం సిగ్గుచేటని అన్నారు.గతంలో 2013లో రాళ్ళ వాన కురిసినప్పుడు రైతులను ఆదుకుంటామని హామీ ఇచ్చిన కాంగ్రేస్ నాయకులు రైతులను ఆదుకోలేదని మండిపడ్డారు.కానీ మా నాయకుడు ఉద్యమ నాయకుడని..ప్రజల కష్టాలు తెలిసినవాడని.. నిత్యం ప్రజల మధ్యలో ఉండే ప్రజా నాయకుడు కాబట్టే వడగండ్ల వాన పడగానే రైతులు కష్టాల్లో ఉన్నప్పుడు ముఖ్యమంత్రి కేసీఆర్ ని దుగ్గొండి కి తీసుకొచ్చి ఎకరానికి 10000 రూపాయల పరిహారం ప్రకటన ఇప్పించారని,వ్యవసాయ అధికారులకు సైతం ఏ పార్టీవారైన రైతు రైతేనని నష్టపోయిన రైతుల వివరాలు నమోదు చేయాలని ఆదేశాలిచ్చారని కానీ ప్రతిపక్ష నాయకులు మాత్రం వ్యవసాయ అధికారులతో మా పార్టీ నాయకులు పేర్లు నమోదు చేయించారని పసలేని ఆరోపణలు గుప్పిస్తున్నారని అన్నారు.మీ పార్టీ నాయకులకు,కుటుంబ సభ్యులకు సైతం పరిహారం మంజూరు అయినా యని గుర్తుంచుకోవాలని, పూర్తిగా వ్యవసాయ శాఖ అధికారులు మాత్రమే పేర్లు నమోదు చేశారని ఇంకా ఎవరైనా అర్హులైన రైతులు ఉంటే వారికి మరో విధంగా న్యాయం చేస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారని అన్నారు.ప్రతిపక్ష పార్టీల నాయకుల మాదిరిగా వారి హయాంలో ప్రజల సొమ్మును దోచుకుతినలేదని, పార్టీలకతీతంగా అర్హులైన వారందరికీ పరిహారం ఇచ్చేందుకు ప్రభుత్వం కృషి చేసిందని అన్నారు.బరితెగించి మాట్లాడ డం కాదని బరాబర్ మాటలు మాట్లాడి ఏమైనా మంచి సలహాలు ఉంటే సూచించాలని మాకు ఏం భేషజాలు లేవని మంచి సలహాలు స్వీకరిస్తామని అన్నారు.తెలంగాణ ఉద్యమం కాలం నుండి మా నాయకుడి చరిత్ర తెలంగాణ పోరాటంలో పెద్ది కష్టం నియోజకవర్గ ప్రజలకు తెలుసునని అలాంటి మా నాయకుడిపై విమర్శలు చేస్తే ప్రజలు బుద్ధి చెబుతారని వారు హెచ్చరించారు. ఎలాగు ఎన్నికల్లో గెలవలేమని తెలిసి రైతుల పేరుతో రాజకీయం చేయాలని చూస్తే నియోజకవర్గ ప్రజల చేతిలో మీకు మరోసారి పరాభవం తప్పదని వారు అన్నారు.ఈ కార్యక్రమంలో జెడ్పి కో-ఆప్షన్ సభ్యులు ఎండి.రఫీ, ఆర్.బి.ఎస్.జిల్లా డైరెక్టర్ తూటి శ్రీనివాస్, సర్పంచ్ కుండె మల్లయ్య,అమీనాబాద్ పిఎసిఎస్ చైర్మన్ మురహరి రవి,మాజీ జెడ్పిటిసి జున్నుతుల రాంరెడ్డి,ఎంపిటిసి దారావతు శ్రీను,మండల కో-ఆప్షన్ సభ్యులు ఎం.ఏ.గఫ్ఫార్,నాయకులు శ్రీధర్ రెడ్డి,మహేందర్ రెడ్డి,సాంబయ్య, ఉపేందర్,లాలూ నాయక్,సతీష్, రమేష్, రాజుకుమార్, తదితరులు పాల్గొన్నారు.

# హనుమకొండ పశ్చిమ బిజెపి అభ్యర్థిగా దరఖాస్తు చేసిన రామలింగం



**కాజీపేట, సెప్టెంబర్ 9, మనం న్యూస్ :** హనుమకొండ పశ్చిమ నియోజకవర్గం ఎమ్మెల్యే బరిలో కాజీపేట బాబుజి నగర్ కు చెందిన సీనియర్ బిజెపి నాయకులు మాజీ కార్పొరేటర్ నార్ల గిరి రామలింగం బిజెపి రాష్ట్ర కార్యాలయంలో శనివారం దరఖాస్తు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీలో క్రమశిక్షణ నిత్యం ప్రజల్లో ఉండే నాయకుడికి వచ్చే ఎన్నికల్లో పోటీ చేసేందుకు అవకాశం కల్పిస్తున్నట్లు బిజెపి అధిష్టానం ప్రకటించిందని, తాను మొదటి నుండి బిజెపి పార్టీలో ఒక కార్యకర్త నుండి ఒక నాయకుడు స్థాయికి ఎదిగానని, తాను పశ్చిమ నియోజకవర్గం నుండి ఎమ్మెల్యే బరిలో ఉంటానని హైదరాబాద్ స్టేట్ ఆఫీసులో దరఖాస్తు చేసుకున్నానన్నారు. ప్రజల దీవెనలు ఎప్పుడు తనపై ఉంటాయని ఆశిస్తున్నట్లు, కాజీపేట పట్టణ ఓటర్ల సంఖ్య దాదాపుగా లక్ష చిల్లర ఓట్లున్న ప్రాంతం ఇప్పటివరకు ఏ పార్టీ కూడా ఎమ్మెల్యే అభ్యర్థిగా అవకాశం ఇవ్వలేదని, కావున ఈ ఒక్కసారి రాష్ట్ర పార్టీ ఆలోచించి కాజీపేటకి అవకాశం ఇవ్వాలని ఆయన బిజెపి అధిష్టానాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో చిలకపాటి శివకుమార్ స్వామి, అంకేశ్వర్ కుమార్ స్వామి, మోడం సదానందం, నాగపురి భాస్కర్, రాజబోయన్ మహేందర్, స్వర్గం మణికుమార్, అహ్మద్ గఫూర్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే నరేందర్‌కు శుభాకాంక్షలు తెలిపిన కమ్మ సేవా కమిటీ నాయకులు



**వరంగల్ టౌన్, సెప్టెంబర్ 9, మనం న్యూస్ :** ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ ని వరంగల్ తూర్పు నియోజకవర్గం బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థిగా మరోమారు ప్రకటించిన సందర్భంగా వరంగల్ జిల్లా కమ్మ సేవా కమిటీ నాయకులు 'ఓ' సిటీలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ ని మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వారికి కృతజ్ఞతలు తెలిపారు. ఎమ్మెల్యేను కలిసిన వారిలో వరంగల్ జిల్లా కమ్మ సేవా కమిటీ అధ్యక్షులు మందడపు కోటేశ్వరరావు, ఉపాధ్యక్షులు కునట్టి హరిబాబు, ధనేకుల రాంబాబు, రాయపాటి వెంకటేశ్వర రావు, బండ్ల రవిబాబు, చంద్రశేఖర్, బండ్లమూడి శ్రీనివాస్, బండ్లమూడి నాగచరన్, అడ్వకేట్ తదితరులు ఉన్నారు.

## డబల్ బెడ్ రూమ్ ఇండ్లను పరిశీలించిన ఎమ్మెల్యే నరేందర్



**ఖిలా వరంగల్, సెప్టెంబర్ 9, మనం న్యూస్ :** దుపకుంటలోని డబల్ బెడ్ రూమ్ ఇండ్లను వరంగల్ తూర్పు ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ శనివారం పరిశీలించారు. ఎమ్మెల్యే వెంట పలువురు బిఆర్ఎస్ నాయకులు ఉన్నారు.

## బీజేపీ కార్యాలయంకు తరలిన కాజీపేట నాయకులు



**కాజీపేట, సెప్టెంబరు 9, మనం న్యూస్ :** హైదరాబాద్ నాంపల్లిలోని బిజెపి రాష్ట్ర కార్యాలయంలో వరంగల్ పశ్చిమ నియోజకవర్గం బిజెపి అభ్యర్థిగా దరఖాస్తు చేయడానికి బిజెపి హనుమకొండ జిల్లా కాజీపేట నాయకులతో కలిసి శనివారం ఓరుగల్లు ప్రజల ఇలవేల్పు భద్రకాళీ అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారి ఆశీస్సులతో భారీ కార్ల కాన్వాయ్ తో ర్యాలీగా వెళ్లి దరఖాస్తును బిజెపి హనుమకొండ జిల్లా అధ్యక్షురాలు రావు పద్మ కేంద్ర కార్యాలయంలో అందజేశారు. ఈ కార్యక్రమంలో కాజీపేట నుండి జిల్లా ఉపాధ్యక్షుడు చిర్ర నర్సింగు గౌడ్, సీనియర్ నాయకులు గుంటి కుమారస్వామి, కాయిత రాజ్ కుమార్ యాదవ్ ,అధికార ప్రతినిధి చాంద్ పాషా, సుంచు వేణు, విజయ్, ప్రశాంత్, రమేష్, చిలువేరు చిరంజీవి, కోల జీవన్, శ్రీనివాస్, మామిడాల నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

## కస్తూరిబాలో ఘనంగా కాళోజి జయంతి వేడుకలు



**చెన్నారావుపేట, సెప్టెంబర్ 9, మనం న్యూస్ :** శనివారం చెన్నారావుపేట మండల కేంద్రంలోని కస్తూరి భా గాంధీ బాలికల విద్యాలయంలో తెలంగాణ మాండలిక భాషా దినోత్సవం మరియు కాళోజి జయంతి కార్యకమం నిర్వహించడం జరిగింది. ముందుగా జ్యోతి ప్రజ్వలనతో ప్రారంభించి తెలంగాణ భాష గొప్పతనాన్ని తెలుపుతూ ఉపన్యాసం, వ్యాసరచన, పాటల పోటీలు విద్యార్థులకు నిర్వహించి. సంజన, దీపిక 10 వ తరగతి విద్యార్థినిలు కాళోజి వేషధారణ, తెలుగుతల్లి వేషధారణలో మెరిసారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ జ్యోతి ఉపాధ్యాయునిలు తేజస్విని, షాహీన, రాజ్యలక్ష్మి, పల్లవి, సుమలత, కమలమ్మ, దేవిక, విపంచి, ఉమ, కవిత, మౌనికలు పాల్గొన్నారు

## కాంగ్రెస్ నుండి బిఆర్ఎస్ పార్టీలో చేరికలు



**దుగ్గొండి, సెప్టెంబర్ 9, మనం న్యూస్ :** దుగ్గొండి మండలం గుడ్డేలుగులపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ నుండి పది కుటుంబాలు శనివారం ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరినారు. బిఆర్ఎస్ లో చేరినవారిలో జంగిలి రాజేందర్, జంగిలి రమేష్, చల్పూరి అశోక్ కుమార్, చిన్న శంకర్, మందా రమేష్, జమలపురి దినేష్, అంగిరిక రాజేందర్, తోర్పూరి మహేందర్, అన్నారపు వీరన్న, నల్ల సంజీవ ఉన్నారు. నాయకులు కాట్ల భద్రయ్య, స్థానిక సర్పంచ్ ఎడ్డే రమా మనోహర్, తోటకూరి రాజు, మందా ఈశ్వరయ్య, మేకల రాజ్ కుమార్ తదతరులు వీరిని పార్టీలోకి ఆహ్వానించి శుభాకాంక్షలు తెలియజేసినారు.

## మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే అరూరి




**వరంగలఎ రూరల్, సెప్టెంబర్ 9, మనం న్యూస్ :** గ్రేటర్ వరంగల్ 2 వ డివిజన్ పెగడపల్లి గ్రామానికి చెందిన తుల్ల బాబు మృతి చెందగా ఎంజీఎం మార్చురీ లో వారి పార్థివ దేహాన్ని సందర్శించి వారి కుటుంబాన్ని బిఅర్ఎస్ పార్టీ వరంగల్ జిల్లా అధ్యక్షులు వర్ధన్నపేట ఎమ్మెల్యే అరూరి రమేష్ శనివారం పరామర్శించారు. ఎమ్మెల్యే వెంట స్థానిక డివిజన్ నాయకులు కార్యకర్తలు ఉన్నారు..

## కాంగ్రెస్ మేనిఫెస్టో కమిటీ మెంబర్‌గా కూచన రవళి రెడ్డి

**హనుమకొండ, సెప్టెంబర్ 9, మనం న్యూస్ :** టిపిసిసి ప్రధాన కార్యదర్శి కూచన రవళి రెడ్డి కాంగ్రెస్ మేనిఫెస్టో కమిటీ మెంబర్ గా ఎన్నికయ్యారు. అ సందర్భంగా కూచన రవళి రెడ్డి కి పలువురు శుభాకాంక్షలు తెలిపారు.

# మహిళా సాధికారాతే బిఆర్ఎస్ ప్రభుత్వ లక్ష్యం




**-ప్రభుత్వం అందిస్తున్న పావలా వడ్డీ రుణాలను సద్వినియోగం చేసుకోవాలి**

**-మహిళలు ఆర్థికంగా అభివృద్ధి సాధించాలి**

**-పలు మహిళా సంఘాల వార్షిక మహా సభలో ఎమ్మెల్యే అరూరి**

**వరంగల్, సెప్టెంబర్ 9, మనం ప్రతినిధి :** మహిళలు అన్ని రంగాలలో సాధికారత సాధించడంతో పాటు ఆర్థికంగా బలోపేతం అయ్యేందుకు బిఆర్ఎస్ ప్రభుత్వం అన్ని విధాల కృషి చేస్తోందని బిఆర్ఎస్ పార్టీ వరంగల్ జిల్లా అధ్యక్షులు, వర్దన్నపేట ఎమ్మెల్యే అరూరి రమేష్ అన్నారు. పర్వతగిరి మండలం అన్నారం, కల్లెడ గ్రామాల మహిళా సంఘాల వార్షిక మహాసభకు ఎమ్మెల్యే అరూరి రమేష్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో మహిళా సంక్షేమానికి ముఖ్యమంత్రి కేసీఆర్ పెద్దపీట వేస్తున్నారని తెలిపారు. మహిళా సాధికారత కోసం అనేక సంక్షేమ పథకాలను రూపొందించి అమలు చేస్తున్న గొప్ప నాయకుడు మన ముఖ్యమంత్రి అని కొనియాడారు. మహిళా సంఘాలు రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న వడ్డీలేని రుణలు, పావలా వడ్డీ రుణాలను సద్వినియోగం చెసుకొని ఆర్థికంగా బలపడాలని సూచించారు. బిఆర్ఎస్ పరిపాలనలోనే రాష్ట్రంలోని మహిళలు ఆత్మగౌరవంతో జీవిస్తున్నారని తెలిపారు. చాలా కాలంగా ఎదురుచూస్తున్న విఓఏ ల గౌరవ వేతనాలను పెంచి మహిళల పట్ల తన అభిమానాన్ని కేసీఆర్ చాటుకున్నారని అన్నారు. సీఎం కేసీఆర్ రుణం తీర్చుకోలేనిదని, మహిళలు ఆత్మగౌరవంతో బతికే విధంగా చర్యలు తీసుకుంటున్న సీఎం కేసీఆర్ కి ప్రతీ ఒక్కరూ అండగా నిలవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు, మహిళా ప్రజా ప్రతినిధులు, మహిళా సంఘాల నాయకులు, మహిళలు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.






### 18 సంవత్సరాల యువతీ యువకులు

# ఓటు నమోదు సద్వినియోగం చేసుకోవాలి

**-తాసిల్దార్ ఫణి కుమార్**



**చెన్నారావుపేట, సెప్టెంబర్ 9, మనం న్యూస్ :** 18 సంవత్సరములు నిండిన యువతి యువకులు ఓటర్ గా నమోదు కాని వాళ్ళు ఉంటే రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు 01/10/2023 రోజు వరకు 18 సంవత్సరాలు నిండిన ప్రతి యువతి యువకులు 19/10/2023 లోగా ఓటర్ గా నమోదు చేసుకొనుటకు రాష్ట్ర ఎన్నికల కమిషన్ అవకాశం ఇచ్చినందున మీరందరూ మీ సేవ కేంద్రాల వద్ద గాని, (బిఎల్ఓ) ఆప్ నందు గాని లేదా (ఓటర్స్.ఈసిఐ.జిఓవి.ఇన్) నందు గాని ఓటు హక్కు కొరకు మీ ఆధార్ కార్డు మీకు సంబంధించిన పదవ తరగతి మెమో, స్టడీ సర్టిఫికెట్ ల జిరాక్స్ కాపీలను ఫారం-06తో జతపరిచి అప్లికేషన్ చేసుకోగలరని తహశీల్దారు ఫణి కుమార్ కోరారు. వివిధ రాజకీయ పక్షాలు, స్వచ్ఛంద సేవ సంస్థలు యువతి యువకులకు ప్రోత్సహించాలని అన్నారు.మండల పరిధిలోని ప్రతి పోలింగ్ కేంద్రాల వద్ద కొత్త ఫోటో ఓటరు జాబితాలు సంబంధిత గ్రామ పంచాయతీ వద్ద (బిఎల్ఓ) బూత్ లెవెల్ ఆఫీసర్ల వద్ద ఉన్నాయన్నారు